## ఓర్వలేకే అసత్య ప్రచారాలు

- ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరితారెడ్డి



బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడుతున్న చిట్టెం సుచరితారెడ్డి

కృష్ణ, నవంబర్ 25 : కాంగ్రెస్ నాయకుల అసత్యపు ప్రచారాన్ని నమ్మొదని ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరితారెడ్డిన అన్నారు. శనివారం ఆమె మండలం లోని ముడుమాల గ్రామంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్ర వారం రాత్రి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారని ఇది చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఓడిపోతా మనే భయంతో ఎమ్మెల్యేపై అసత్యపు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చిట్టెం పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూసుకుంటారన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ హన్మంతు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి

- బీఆర్ఎస్ నాయకుడు చిట్టెం చాణక్యరెడ్డి



చిన్నపొర్లలో ప్రచారం చేస్తున్న చిట్టెం చాణక్యరెడ్డి

ఊట్కూర్, నవంబర్ 25: ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలంలోని చిన్నపొర్లలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణకు ఏమీ చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త మ్యానిఫెస్టోను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇర్షద్, హుసేన్, శ్రీనివాస్‌రెడ్డి, సలీం, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌శెట్టి, చాంద్‌పాషా పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జెడ్పీ సీఈవో జ్యోతి

ఊట్కూర్, నవంబర్ 25: ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జెడ్పీ సీఈవో, సీప్ జిల్లా నోడల్ అధి కారి జ్యోతి అన్నారు. శనివారం ఊట్కూర్, పగిడిమర్రి, ఓబ్లాపూర్, పులిమా మిడి గ్రామాల్లో ఎన్నికల నియమావళితో పాటు ఓటు హక్కుపై ఓటర్లకు అవగా హన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో మద్యం, డబ్బు, కానుకల పంపిణీకి పాల్పడితే సీవిజిల్ యాప్‌నకు సమాచారం అందించాల న్నారు. ఎన్నికల్లో ఎలాంటి రాగ ద్వేశాలకు తావు లేకుండా నిస్వార్థ సేవ చేసే వారిని ఎన్నుకునేందుకు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సీని యర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం నిర్మల పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటెయ్యాలి

- సీఐ కే.ఎస్.రత్నం

అమరచింత, నవంబర్ 25: ఈనెల 30 వ తేదిన జరగనున్న అసెంబ్లీ ఎన్ని కల్లో ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆత్మకూర్ సీఐ కేఎస్ రత్నం, అమరచింత ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. శనివారం మండ లంలోని మాస్తీపూర్, చంద్రఘడ్ గ్రామాల్లో పోలీసు బల గాలతో గ్రామ పురవీ ధుల మీదుగా కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల్లో ఆత్మస్థైర్య పెం పొందించేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు కవాతు నిర్వహించామన్నారు.

# విజయానికి కార్యకర్తలే పట్టుగొమ్మలు

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కురుమ, మత్స్యకార సంఘం నాయకులు



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కురుమ , మత్స్య కార సంఘం నాయకులు

మక్తల్ టౌన్, నవంబర్ 25: అసెంబ్లీ ఎన్నికల్లో విజ యానికి కార్యకర్తలే పట్టుగొమ్మలాంటి వారిని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శని వారం మక్తల్ మండలం ముసలయ్య పల్లి గ్రామానికి చెందిన కురుమ సంఘం అధ్యక్షుడు వర్క్యూర్ వెంకటప్ప, మత్స్యకార సంఘం నాయకులు మొండి శేఖర్ నర్వ మండలం కన్మ నూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో అభి వృద్ధి చెందిన రాష్ట్రంపై కాంగ్రెస్ నేతల కన్ను పడిందని వారి మాటలు నమ్మి కాంగ్రెస్ కు ఓటేస్తే రావణ రాజ్యం రావడంతో పాటు రైతులకు కష్టాలు మొద లవుతాయన్నా రు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ ప్రజలకు గడపగ డపకు సంక్షేమ పథకాలను అందించి నేడు రాష్ట్రాన్ని దేశా నికే తలమానికంగా మార్చారన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి సంక్షేమాన్ని కోరుతున్న బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మక్తల్ గడ్డపై గులాబీ జెండా ఎగురేయాలని కోరారు. కార్యక్రమంలో ముసలపల్లి ఎంపీటీసీ ఆర్సీ రెడ్డి, సర్పంచులు కురవ వెంకటప్ప, ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, ఆకుల రాము, వెంకటప్ప, అభి రామ్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ,కాంగ్రెస్ నాయకుల చేరిక

నర్వ, నవంబర్ 25: ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని యాంకి గ్రామంలో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే సమక్షంలో ముష్టిపల్లి గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్ బీజేపీ నాయకులు సర్పంచ్ బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో రాములు, కృష్ణయ్య, శ్రీను, తిరుమలేశ్, మధు, సత్యారెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, రంగారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

- మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్
- ఆత్మకూర్‌లో ఇంటింటి ప్రచారం



ఆత్మకూర్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ యాదవ్

ఆత్మకూరు, నవంబర్ 25: బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మి మోసపొవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నా రు. శనివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో వారు వేరువే రుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 3 గంటల కరెంటు సరిపో తుందని కాంగ్రెస్ అనడం సిగ్గుచేటని, గ్యారెంటీ లేని కాం గ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మితే నడిసంద్రం లో మునిగిపోతామన్నారు. తొమ్మిదినరేండ్లలోని యో జకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఆత్మకూరు పట్ట ణాన్ని ఎంతో మెరుగ్గా అభివృద్ధి చేశామన్నారు.పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత ఎమ్మెల్యే చిట్టెం రామన్నకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు, మహిళలు, రైతులు, యువకు లను కలిసి మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివ రిస్తూ మూడోసారి ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలిపించాలని అభ్యర్థించారు. అదేవిధంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో పెద్దసంఖ్యలో కార్యకర్తలు ర్యాలీ నిర్వహిస్తూ షాపుల వెంట ప్రచారం చేశారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ నేతృత్వంలో మండల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో శని వారం ఆరేపల్లి, ఆత్మ కూర్ పట్టణానికి చెందిన వివిధ పార్టీ లకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్‌ఎం పీపీ కోటేశర్, పీఏసీఎస్ అద్యక్షులు గాడి కృష్ణ మూర్తి, లక్ష్మికాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ శివరంజని, ఎం పీటీసీలు, కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆత్మకూరు మండలంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

### అమరచింతలో..

అమరచింత, నవంబర్ 25: పట్టణంలోని వివిధ వార్డులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శని వారం బీఆర్ఎస్ నాయకులు విస్తృత్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధిని, ఎన్నికల అనంతరం చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివ రి స్తూ ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు.

### కృష్ణలో..

కృష్ణ, నవంబర్ 25 : మండలలోని గుడెబ ల్లూర్ గ్రా మంలో సర్పంచ్ మహదేవమ్మ ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకొని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమరేశ్, ఆంజనేయులు, వెంక టేశ్, తిమ్మప్ప, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కృష్ణ మండలం గుడెబల్లూర్‌లో..